

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 16 జూలై 2026 పేజీలు : 04


# త్వరలోనే సాకారం కానున్న బంగారం కల

**- రామగిరి బంగారు గనుల్లో మైనింగ్ కు త్వరలోనే ఆక్షన్ - స్పష్టమైన ప్రకటన చేసిన మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర - ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌తో కలిసి మైనింగ్ ప్రాంతం పరిశీలన - గత కార్మికులు, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి - ఇక్కడ ఖనిజాన్ని చోరీ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక - జొన్నగిరి కంటే ఎక్కువగా బంగారం ఉందన్న మంత్రి రవీంద్ర - ఇది మా ప్రాంత ప్రజల కల అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**





మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**రామగిరి, అనంతపురం, జులై 15 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జొన్నగిరికి మించిన మరో గోల్డ్ మైన్ అందుబాటులోకి రానుందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో మూత పడ్డ భరత్ గోల్డ్ మైన్ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్. రాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఇతర జిల్లా టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బంగారం గనులున్న ప్రాంతాన్ని మొత్తం వారు పరిశీలించారు. అలాగే గతంలో అక్కడ పని చేసిన కార్మికులు, స్థానికులతో మంత్రి, ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు. బంగారు గనుల్లో పనిచేసిన వారితో అర్జీలు స్వీకరించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.

**మా ప్రాంత కల ఇది.. పరిటాల సునీత**

ముందుగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో బంగారం మైనింగ్ చేస్తున్న సమయంలో ఎంతో మందికి ఉపాధి ఉండేదన్నారు. పరిటాల రవీంద్ర కార్మిక సంఘం నాయకునిగా కూడా పని చేశారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో మైనింగ్ మూసివేసినప్పటి నుంచి వారికి ఉపాధి కరవైందన్నారు. ఇక్కడ మైనింగ్ తిరిగి ప్రారంభిస్తే వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని.. ఎంతో మంది ఉపాధి లభిస్తుందన్నారు. మా ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం అవుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**జొన్నగిరి కంటే ఎక్కువ బంగారం :**

మంత్రి కొల్లు రీవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో అపార ఖనిజ సంపద ఉన్నప్పటికీ.. గత పాలకులు మైనింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని.. కొన్ని చోట్ల దోపిడీకు పాల్పడ్డారన్నారు. ఉన్న మైనింగ్‌లను సరిగా నిర్వహించకపోవడం, ఖనిజాన్ని దోపిడీ చేయడం వంటివి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. మైనింగ్ గ్రోత్ 36శాతం పెరిగిందన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 416 ఎకరాల్లో 108 హెక్టార్ల లో మైన్ ఉందన్నారు. జొన్నగిరిలో టన్నుకు ఒక గ్రాము బంగారం వస్తే.. రామగిరిలో టన్నుకు 4గ్రాముల బంగారం లభిస్తుందన్నారు. ఇది క్రమంగా 6.5 గ్రాములకు కూడా చేరుతుందన్నారు. బ్రిటీష్ కాలం నుంచి 2002వరకు ఇక్కడ మైనింగ్ జరిగింది.. భారత్ మైన్స్ వారు 2001లో ఆపేశారన్నారు. ఇటీవల 2023లో మిషనరీతో పాటు ఇక్కడున్న ఖనిజాన్ని తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇక్కడ మొత్తం 4లక్షల 60వేల టన్నుల ఖనిజం ఉండాలని అందులో లక్ష టన్నుల వరకు చోరీ అయినట్టు తెలుస్తోందన్నారు. దీనిపై కచ్చితంగా ఎంక్వైరీ జరుగుతుందని.. అది ఎవరు చేసినా చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఖనిజాన్వేషణ వేగంగా జరుగుతోందన్నారు. గోల్డ్, మ్యాగ్నటీస్, ఐరన్ ఓర్ వంటి ఖనిజాన్ని వెలికి తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. దీని వలన రాయల్టీతో పాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఓబుళాపురం ప్రాంతంలో కూడా ఖనిజాన్ని ఎత్తుకెళ్లారన్నారు. ఈ ప్రాంతంలో కూడా త్వరలో మైనింగ్ ప్రారంభిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.






## పిజిఆర్ఎస్ అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలి

### ప్రజల నుండి 520 అర్జీలు స్వీకరించిన కలెక్టర్ ఓ ఆనంద్



ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ జులై 15 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఆయాశాఖల జిల్లాఅధికారులు అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం చేయాలని ఆదేశించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జులై నెలకు సంబంధించి వరదలు సిద్ధంగా ఉన్న ఆంధ్ర థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని, ఇందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిపిఓ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఆర్డిఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి వరప్రసాద్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, యుగేశ్వరిదేవి, రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పార్టీ కార్యాలయంలకు కేటాయించాలని

# అధికారులపై ఒత్తిళ్లు

**- వైసీపీ హయాంలో కూడా ప్రభుత్వ స్థలాలు పార్టీ కార్యాలయాల కేటాయింపు. - అనంతపురం, పుట్టపర్తి జిల్లా కేంద్రాల్లో వైసీపీ భవనాలు నిర్మాణం - ఇప్పుడు అదే దారిలో తెలుగుదేశం పార్టీ లీజుకు స్థలాలు - జనసేన, బిజెపి, తదితర పార్టీలు కూడా అదే దారిలో వెలుతాయా?**





హెచ్ ఎల్ సి కాలనీలో లీజు కింద పొందిన ప్రభుత్వ స్థలంలో వైసీపీ కార్యాలయం నిర్మాణం , కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో అనంతపురంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి కార్యకర్తలు (ఫైల్‌ఫోటో)

**అనంతపురం, జులై 15, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో విలువైన ప్రభుత్వ స్థలాల్లో పార్టీ కార్యాలయాల కోసం స్థలం సేకరణకు నేతలు సన్నాహాలు మొదలయ్యాయి. ప్రధానంగా ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో పార్టీ కార్యాలయాలు నిర్మాణాలకు అనువైన స్థలాల కోసం తెలుగుదేశం, సిపిఐ పార్టీల జిల్లా నాయకులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రోడ్డుకు సమీపంలో మంచి అనువైన ప్రభుత్వ స్థలాలను చూసి వాటిని 66 ఏళ్ల దీర్ఘకాలిక లీజు కింద కేటాయించాలని జిల్లా స్థాయి అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగా కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అనంతపురం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పక్కన ఆయిల్ పెడ్ స్థలాల్లో జిల్లా టిడిపి కార్యాలయానికి ఎకరాకు వెయ్యి రూపాయలు ఏడాదికి లీజు మొత్తం చెల్లించే విధంగా 66 ఏళ్ల పాటు ఉండే విధంగా రెండు ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గం టిడిపి కార్యాలయం కోసం 70 సెంట్లు స్థలాన్ని లీజు కింద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. పార్టీ కార్యాలయాలకు స్థలాలు లీజు కింద కేటాయించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు, ఆ నిర్ణయం మేరకు అమలు చేసినట్లు తెలుస్తోంది.. తెలుగుదేశంతో పాటు మిగతా రాజకీయ పార్టీలకు కూడా ప్రభుత్వ స్థలాలను జిల్లా కేంద్రాల్లో లీజు కింద ఇవ్వాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలియ తెలియ వచ్చింది. అనంతపురం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పక్కన కోట్లు విలువచేసే ఆయిల్ పెడ్ స్థలాన్ని టిడిపి జిల్లా కార్యాలయానికి రెండు ఎకరాలను లీజు కింద కేటాయించడం విమర్శలకు తావిస్తోంది.. రాబోయే రోజుల్లో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాల కోసం అన్ని రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. పార్టీ కార్యాలయాలకు లీజు పద్ధతిలో ప్రభుత్వ స్థలాలను కేటాయించే పద్ధతికి గత వైసిపి ప్రభుత్వమే దారి చూపిందని విమర్శలు బలంగా ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని జిల్లా కేంద్రాల్లో విలువైన ప్రభుత్వ స్థలాలను వైసీపీ పార్టీ కార్యాలయాలకు లీజు పద్ధతిలో కేటాయించారు. పార్టీ కార్యాలయ భవనాలను కూడా నిర్మించారు. కొన్ని అసంతృప్తిగాను, కొన్ని పూర్తి కూడా అయినట్టు తెలిసింది. అందులో భాగంగా అనంతపురం లోని హెచ్ ఎల్ సి కాలనీ సమీపంలో నీటిపాదల శాఖకు చెందిన స్థలాన్ని దాదాపు 1.5 ఎకరాలను కేటాయించినట్లు తెలిసింది. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో విమానాశ్రయానికి ఎదురుగా దాదాపు 50 సెంట్లు స్థలాన్ని వైసీపీ కార్యాలయం కోసం వైసిపి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినట్లు సమాచారం. పుట్టపర్తి లో పార్టీ కార్యాలయ భవనాలు ఇంకా పూర్తి కాలేదని తెలుస్తోంది. అనంతపురంలో హెచ్ ఎల్ సి కాలనీలో నిర్మించిన వైసీపీ కార్యాలయ భవనాలు నిర్మించారు. అసంతృప్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను ఇటీవల కాలంలో కొందరు వైసిపి జిల్లా నాయకులు స్వయంగా లక్షలాది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి మరమ్మతులు చేసుకొని పార్టీ కార్యాలయం సిద్ధం చేసుకున్నారు. ఇప్పుడు అక్కడినుంచి పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పుట్టపర్తిలో ఆ భవనాలకు అతీగతీలేదు. ఏది ఏమైనా గతంలో వైసిపి ప్రభుత్వంలో వైసిపి పార్టీ జిల్లా కార్యాలకు కొట్లాది రూపాయలు చేసే ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కూడా అదే దారిలో.. అదే జీవోలను ప్రస్తావిస్తూ జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలను లీజికిచ్చేందుకు అడుగులు వేయడం చర్చనీయాంశంగా మారింది. సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు , కూలీలు, ఉద్యోగులు, జర్నలిస్టులు ఇతర వర్గాలు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నేతలు చుట్టూ కాళ్ల అడిగేలా తిరిగిన సందర్భాలు గతంలో వైసిపి ప్రభుత్వం లోను, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ జరుగుతోంది. తమకు రెండు, మూడు సెంట్లు స్థలాలిచ్చి ఇల్లు కట్టించమంటే పట్టించుకోరని, సవాలక్ష కారణాలు చెప్తారని , పార్టీ కార్యాలయాలకు మాత్రం దర్జాగా ప్రభుత్వ స్థలాలను తక్కువ ధరతో లీజులు ఇవ్వడం ఎంత వరకు సబబు అని అన్ని వర్గాల నుంచి ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి..

## స్ఫూర్తి దాయకం ముద్రగడ జీవితం

### - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, జులై 15 ప్రభాతవార్త**

మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనా భం జీవితం స్ఫూర్తి దాయకమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి కొనియాడారు. మాజీ మంత్రి ముద్రగడ పద్మనా భం మృతికి సంతా పంగా జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి శైలజానాథ్, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్‌తోపాటు పలువురు పార్టీ, రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా, ఎంపిగా మంత్రిగా, ముద్ర గడ పద్మనాభం ప్రజా జీవితంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. అదే విధంగా కాపుల సమస్యల పరిష్కారానికై అనేక ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన చేసిన పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ముద్రగడ పద్మనాభం మరణం వారి కుటుంబీలకు కాపు సంఘానికే కాకుండా వైసిపికి కూడా తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాశయంలో 25.474 టీఎంసీలకు చేరిన నీటిమట్టం..!

**-4,724 క్యూసెక్కులకు పడిపోయిన జలాశయంలోకి ఇన్‌ఫ్లో -గత ఏడాది ఇదే సమయంలో డ్యాంలో నీటిమట్టం 79.135 టీఎంసీలు -డ్యాం పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గిపోవడంతో పడిపోతున్న ఇన్‌ఫ్లో**

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త**

కర్నాటకలోని తుంగభద్ర జలాశయంలో బుధవారం ఉదయం నాటిని నీటి మట్టం 25,474 టీఎంసీలకు (1,602 అడుగులు) చేరింది. డ్యాంలోకి ప్రస్తుతం 4,724 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే కొనసాగుతోంది. డ్యాం పూర్తి నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు (1,633 అడుగులు) కాగా గత ఏడాది ఇదే సమయానికి డ్యాంలో 79.135 టీఎంసీల నీరు నిల్వ ఉంటేదని డ్యాం అధికారులు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు డ్యాంలో కేవలం 9.725 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండి డ్యాంలోకి కేవలం 4,188 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే కొనసాగుతూ వచ్చింది. ఆపై డ్యాం ఎగువ పరివాహక ప్రాంతాలైన శివమొగ్గ, అగుంబె, తీర్థహళ్లి, సాగర, కడూరు, హోసనగర ప్రాంతాల్లో విస్తారం గా వర్షాలు కురవడం తో 8వ తేదీ నుండి ఇన్‌ఫ్లో ఒక్కసారిగి 17,507 క్యూసెక్కులకు పెరిగి 11వ తేదీ నాటికి గరిష్టంగా 38,977 క్యూసెక్కులకు చేరగా నీటిమట్టం పెరుగుతూ వచ్చింది. ఆపై 12వ తేదీ నుంచి క్రమేనా ఇన్‌ఫ్లో తగ్గుతూ రాగా ప్రస్తుతం 4,724 క్యూసెక్కులకు పడిపో యింది. కాగా తుంగభద్రజలాశయంద్వారా నాలుగు ప్రధాన కాలువల కింద దాదాపు 16 లక్షల ఎకరాలకు




ఆయకట్టుఉన్నట్టు సమాచారం. హెచ్‌ఎల్‌సీ కాలువకు సకాలంలో నీరు అందితే ఒక్క అనంతపురం జిల్లాలోనే 3 లక్షల ఎకరాలకుపైగా సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందనుంది.

## పాత డీఈఓ రారు.... కొత్త డీఈఓ ఎప్పుడొస్తారో?

**- మే 24 నుండి సెలవులోనే పాత డీఈఓ - జూలై 15తో ముగిసిన సెలవు - మళ్లీ జూలై 16 నుండి 31 వరకు సెలవు పొడిగింపు - డీఈఓ లేక ఆగిన కీలక ఫైల్స్ - తెలిసినా పట్టించుకోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు**

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**

సెలవు పై వెళ్లిన జిల్లా విద్యాశాఖ అధికారి జాయిన్ కాకుండా రెండు నెలలుగా సెలవులను పొడిగిస్తూనే ఉన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు మాత్రం మరొక అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడం, రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించకపోవడం జిల్లాలో విద్యాశాఖ పాలన నత్త నడకగా కొనసాగుతుంది. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఎం. ప్రసాద్ బాబు అనారోగ్య సమస్యల కారణాలతో మే 24వ తేదీ నుండి జూలై15 వరకు విడతలవారీగా సెలవును పొడిగిస్తూనే ఉన్నారు. తాజాగా తన సెలవును ఈనెల 16 నుండి 31వ తేదీ వరకు పొడిగిస్తూ లెటర్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించారు. ఇలా 69రోజులుసెలవు పెట్టారు. ప్రస్తుతము అనంతపురం డిప్యూటీ డీఈఓ (ఎఫ్ఎసి)గా పనిచేస్తున్న విడపనకల్లు ఎంఈఓ1 శ్రీనివాసరావుకు ఇన్చార్జి డీఈఓ గా బాధ్యతలు అప్పగించారు. మే 24 నుండి ఇప్పటివరకు మరొక అధికారికి జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడంతో జిల్లా విద్యాశాఖ కార్యాలయం, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో పదుల సంఖ్యలోని కీలక ఫైల్స్ అన్ని ఆగిపోయాయి. ఒక జిల్లా అధికారి నెల రోజులు సెలవు పెడితే మరొక అధికారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలి. లేదా రెగ్యులర్ జిల్లా అధికారిని నియమించాల్సిన బాధ్యత విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులదే. రెండు నెలలకు పైగా జిల్లా విద్యాశాఖ అధికారి లేక కీలక




ఫైల్స్ ఆగిపోయాయని, ఈ విషయం రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు కూడా చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వాపోతున్నారు.

**మెడికల్ లీవ్ లో వెళ్లే ఆలోచనలో ఇన్చార్జి డీఈఓ :** ప్రస్తుతము ఇన్ ఛార్జ్ డీఈఓగా పనిచేస్తున్న శ్రీనివాసరావు ది రెగ్యులర్ పోస్టు విడపనకల్లు ఎంఈఓ 1. ఆయనకు అనంతపురం డిప్యూటీ డీఈఓ గా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. అలాగే గత రెండు నెలలుగా ఇన్ ఛార్జ్ డీఈఓగా కొనసాగుతున్నారు. ఆయన ఇలా మూడు పోస్టుల బాధ్యతలను నిర్వర్తిస్తుండడం వలన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. రేపు, మాపో డీఈఓ వస్తారని చెబుతూ గత రెండు నెలలుగా ఇన్చార్జి డీఈఓ తోనే విద్యాశాఖ పాలనను నడిపిస్తున్నారు. ఇటీవల పీజిఆర్ఎస్ కు ఇన్ ఛార్జ్ డీఈఓ హాజరుకాకుండా ఏడి హాజరు కావడంతో ఇన్ ఛార్జ్ డీఈఓ కు జిల్లా కలెక్టర్ నోటీసు జారీ చేశారు. తాజాగా డీఈఓ సెలవు పొడిగించడంతో ఇన్ ఛార్జ్ డీఈఓ కూడా మెడికల్ లీవ్ లో వెళ్లాలని ఆలోచన చేస్తున్నారు. ఒకవేళ ఆయన లీవ్ లో వెళితే ఎవరికి ఇన్ ఛార్జ్ డీఈఓ బాధ్యతలు అప్పగిస్తారన్నది తెలియాల్సి ఉంది.

**ప్రారంభమైన విద్యా సంవత్సరం:** 2026 27 నూతన విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమైంది. తాజాగా ఉద్యోగుల లోకల్, నాన్ లోకల్ సీనియర్ జాబితా తయారు, టీచర్ల సర్దుబాటు ప్రక్రియ, తల్లికి వందనం, ఇతర విద్యాశాఖ పథకాలు, కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. వీటిని నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారిదే. దాదాపు రెండు నెలలకు పైగా రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారి లేకపోవడం గమనార్హం.

**డీఈఓగా పలువురు పేర్లు :** మే 24 నుండి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ఆ పోస్ట్ కోసం పలువురు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి 1 గా పనిచేస్తున్న మునీర్ ఖాన్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తారని విద్యాశాఖలో ప్రచారం జరుగుతుంది. ఒకవేళ ఆయనకు అప్పగించకపోతే కర్నూలు జిల్లా డైట్ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ లెక్చలర్ అయూబ్ ఖాన్ లేదా శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి గా పనిచేస్తున్న లాజర్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. కనీసం ఇప్పటికైనా ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

02ATP15.qxd:02ATP15.qxd 16/07/26 10:32 PM Page 1



# క్షేత్రస్థాయిలో సమరానికి సిద్ధంగా ఉందాం : కన్వీనర్

చేయని తప్పును వైసిపి నాయకులు మాపై రుద్దాలని చూస్తున్నారు
వైసీపీ హయాంలో టిప్పర్లతో ఇసుక తరలించిన నాయకులు మాపై బురద జలడమా
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో క్షేత్రస్థాయి సమరానికి పక్కా ప్రణాళి


కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వీనర్


తెలుగుదేశం పార్టీ బిఎల్ఏలను సన్మానించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం, జూలై 15 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని స్థానిక శివాలయం ఆవరణలో బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణుల ముఖ్యమైన వ్యూహాత్మక సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం పరిధిలోని 39 మంది టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్లతో పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. క్షేత్రస్థాయిలో పక్కా వ్యూహంఈ సందర్భంగా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సమావేశంలో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి పార్టీకి గుర్తింపు తేవాలని అన్నారు గత వైసిపి పాలనలో ఇదేచ్ఛగా బెంగళూరుకు ఇసుక తరలించిన నాయకులు మాపై బురద జల్లే కార్యక్రమంలో భాగంగా పంచాయితీ ట్రాక్టర్లను నేను నా కార్యకర్తలు అమ్ముకున్నామని మాపై బురదజల్లే ప్రయత్నాలు మానుకొని చేస్తున్న అభివృద్ధిని చూసి అసూయ పడి మా కార్యకర్తలపై చేయని తప్పుకు నింద వేస్తే సహించేది లేదని అక్రమ అరెస్టులు చేయిస్తున్నామని మాట్లాడే వైసీపీ నాయకులకు ఇదే శివాలయం ముందు ప్రమాణం చేయమంటే చేస్తాను ఇందుకు మీరు సిద్ధమా అని అన్నారు మీ వైసీపీ పాలనలో ఇసుక అమ్ముకోలేదని మీరు ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు మేము అలా అక్రమ అరెస్టులు చేయించి పాలన సాగించాలనుకుంటే ఇప్పుడే చేసే వాళ్ళమని మా ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధి వైపు తప్ప వేరే వారికి అన్యాయం చేయకూడదని కార్యకర్తలకు నాయకులకు సూచించినందుని మీరు ఏమి చేసినా మాట్లాడకుండా ఉన్నామని అన్నారు 2014 నుండి 2019 వరకు ఉన్న మంత్రి కుశ శ్రీ చరణ్ కు భయపడి కళ్యాణ్ దుర్గం వైపు కన్నెత్తి చూడని రంగయ్య ఇప్పుడేదో కళ్యాణ్ దుర్గం ఉద్దరిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న 39 మంది బూత్ ఏజెంట్లకు (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ డిజిటల్ సాంకేతిక అంశాలతో కూడిన సంపూర్ణంగా పూర్తి చేసినందుకు మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులకు, యూనిట్ ఇన్చార్జిలకు శాలువతో సన్మానించిన పాలబండ్ల శ్రీరాములు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మార్గదర్శకత్వంలో బ్రహ్మసముద్రం మండలంలోని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ముఖ్యమైన అవగాహన సదస్సులో మండల పరిధిలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు పసుపు సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాగే నింగనపల్లిలో పొలం పిలుస్తోంది


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి, జులై 15 ప్రభాతవార్త

మండలంలోని రాగే లింగన హళ్లి పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రీ మాన్ సూన్ డ్రైసోయింగ్, (పిఎండిఎస్) పెల్లటైజేషన్ గురించి అలాగే, పంటల బీమా, ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, ఎల్ నినో ప్రభావంను అధిగమించే విధంగా తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగు చేయాలని, రైతులు ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, పెండింగ్ ఉన్న రైతులు ఏపీ ఎఫ్ఆర్ ఫార్మర్ ఐడి కూడా చేసుకోవాలని రైతులకు చాలా వివరంగా తెలియజేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జులై 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని బ్రహ్మసముద్రం, నాగిరెడ్డి పల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆద్వర్యలో 202627 ఖరీఫ్ సీజన్ నందు నిర్వహించ బడింది. పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించ బడింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ ఖరీఫ్ 202627 పంటల భీమా పథకం చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించి నట్లు తెలియ జేశారు, ఈ పంట నమోదు 202627 ఖరీఫ్ సీజన్ నందు పంట వేసిన ప్రతి రైతు రైతుసేవ కేంద్రం సిబ్బంది తో సమన్వయం తో పంట నమోదు చేసుకోమని తెలియ జేశారు, ఏ పి ఎం ఐ ఎం యస్ 2.వీ యాప్ ద్వారా యూరియా మరియు డి ఏ పి ఎరువుల పంపిణీ జరుతుందని తెలియ జేశారు, బోరు లేదా కాలువ ల కింద పండించు వరి పంట కు ప్రత్నామయ పంటల గురించి, ఎల్ నినో ప్రభావంగా స్వల్ప కాలిక పంటల వేసుకోమని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి , వెటర్నరీ డాక్టర్ నాగ బాబు, ఎ ఈ ఓ నంద కిరణ్,వి హెచ్ ఎ శ్రీలత, వెటర్నరీ అసిస్టెంట్,ఎ ఐ సి (అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ )వెంకటేష్, మార్కెట్ యార్డు రవి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మింగా తనిఖీ చేసిన ఎంఈఓ


పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ దృశ్యం

అగళి, జులై 15 ప్రభాతవార్త

ఎంఈఓ-1 నాగేంద్ర బుధవారం మండల పరిధిలోని ముకడాం పల్లి, దాసే గౌడనపల్లి, పూలపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల సమావేశం ఉంటుందని, పాఠశాలలకు ఉపాధ్యాయులు గైర్హాజరు అవుతారన్న ఉద్దేశ్యంతో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేసి హాజరు పట్టిని, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులతో చదివించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.

## రైతులకు ఉచిత విత్తన కందులు పంపిణీ


రైతులకు విత్తన కందులు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

డి. హిరేహాళ్ జూలై 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు ఉచితంగ సరఫరా చేస్తున్న విత్తనం కందులను తెదేపా నాయకుడు తిప్పేస్వామి, పార్టీ శ్రేణులతో కలసి ఆ సచివాలయం పరిధిలోని రైతులకు పంపిణీ చేశారు. బుధవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని హులికల్లు గ్రామ సచివాలయ పరిధిలోని సచివాలయంలో ప్రభుత్వ విప్. రాయదుర్గం ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి సూచనల మేరకు గ్రామ సచివాలయంలో విత్తనం కందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. మొత్తం 25 మంది అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి 4 కిలోల చొప్పున ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత విత్తనం కందులను అన్నదాతలకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, విత్తనాలు, ఎరువులు, పంటల సాగుకు అవసరమైన సహాయాన్ని అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రైతులు సకాలంలో విత్తనాలను వినియోగం చేసుకొని దిగుబడులు పెంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించి మంచి ఫలితాలు సాధించాలని తెదేపా నాయకుడు అన్నదాతలకు విన్నవించారు. విత్తనం కందులు ఉచితంగ పంపిణీచేసి రైతులకు భారం తగ్గించడంలో తమ కూటమి ప్రభుత్వం తోడ్పడి సహాయ సహకారాలు అద్దిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పరమేశ్వరప్ప, గంగప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, లబ్ధిదారులైన రైతులు పాల్గొన్నారు.

# అధికారుల డుమ్మా.. ఆసుపత్రి నిర్వహణపై జడ్పిటిసి ఆగ్రహం


సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, జులై 15 ప్రభాతవార్త

అగళి మండల సర్వ సభ్య సమావేశంలో అధికారులు అదిక శాతం మంది సమావేశానికి డుమ్మా కొట్టారు. వివిధ రోగాలతో ఆసుపత్రులకు వెళ్లే రోగులకు మందులు లేవని కర్ణాటక రాష్ట్రం శిర, తుమకూరు ఆసుపత్రులకు వెళ్లాలని ఆసుపత్రి వారు చెబుతుండటంపై జడ్పిటిసి ఉమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని రకాల మందులను, సిబ్బందికి వేలాది రూపాయల జీతాలు అందిస్తోందని, కానీ డాక్టర్లు, సిబ్బంది సక్రమంగా పని చేయక రోగులకు ఇబ్బంది కలగజేస్తున్నారని, ఈ విషయం మరోసారి పునరావృతం అయితే డిఎం అండ్ హెచ్ఓ, కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎంపిపి రేణుకా కామరాజు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఇది చివరి సర్వ సభ్య సమావేశం కావడంతో ఎంపిపి రేణుకా కామరాజు, జడ్పిటిసి ఉమేష్, తమ ఐదేళ్ల పాలనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, పత్రికా విలేకర్లకు, మీడియా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి పంచాయితీరాజ్ ఇంజినీర్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, వెటర్నరీ, ఆర్టిసి, ఇద్దరు డాక్టర్లు ఉన్నా ఒక్కరు కూడా సమావేశానికి హాజరు కాలేదు. ఫారెస్ట్ అధికారులు కూడా డుమ్మా కొట్టారు. మండల స్థాయి అధికారులు లేని సమావేశం ఎందుకని ఒక సమావేశంలో జడ్పిటిసి అన్నారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ.. మండలంలో 2623 ఇళ్లకు జియో ట్యాగింగ్ చేసి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఏఓ నాగరాజు మాట్లాడుతూ.. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడాలన్నారు. ఏపిఓ మంజునాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విబిజి రాంజీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కూలీలకు 100రోజులకు బదులు 125 రోజుల పనులు కల్పిస్తారని తెలిపారు. కూలీలకు రోజుకు 312 రూపాయలు వేతనం అన్నారు. డి.తహశీల్దారు సుబ్బారావు మాట్లాడుతూ.. మండలంలో 27,472 మంది ఓటర్లు ఉన్నారని, బోగస్ ఓట్లను తొలగిస్తున్నామని, అర్హులైన వారిని కొత్తగా ఓటర్లుగా నమోదు చేయిస్తున్నామని తెలిపారు. అగళి మండలంలో గతంలో 31 పోలింగ్ బూతులు ఉన్నాయని ప్రస్తుతం ఆరు పోలింగ్ బూత్‌లు పెరుగుతాయన్నారు. హెచ్‌డి హళ్లి-2, ఇనగలూరు-2, ఆర్‌జి హల్లి పంచాయితీలో-2 పోలింగ్ బూత్‌లను పెంచుతున్నట్లు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎంఈఓ నాగేంద్ర మాట్లాడుతూ.. మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 92.8 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఏపిఎం సురేష్ మాట్లాడుతూ.. సంఘ సభ్యులకు చేపల పెంపకానికి రూ.3 లక్షల వరకు రుణాలు అందిస్తామని, అందులో లక్ష సబ్సిడి ఉంటుందని చేప పిల్లలను, మందులను సరఫరా చేయడంతోపాటు అవి పెరిగి పెద్దయ్యాక కె.జి.245 ప్రకారం కొనుగోలు చేస్తారని తెలిపారు. 10 సెంట్ల భూమి నీటి వసతి ఉన్నవారు మండలానికి 10 యూనిట్లు మంజూరు అయ్యాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఆర్‌డిఏ వెలుగు సంఘాలకు గతంలో రూ.10 లక్షలు రుణాలు ఇస్తుంటే దానిని రూ.20 లక్షలకు పెంచినట్లు తెలిపారు. శ్రీనిధిలో కూడా 10 లక్షల వరకు పెంచినట్లు ఏపిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగాధర్, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, డి.ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్, ఏఓ రాజేంద్ర, ఈఓఆర్డి పద్మ, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, ఆరాధ్య, ఎంపిటిసిలు రంగమ్మ, మంజమ్మ తదితరులు ఉన్నారు. పంచాయితీ కార్యదర్శిలు, హౌసింగ్ ఏఈ, ఏపిఎం మంజునాథ్, ఏఓ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## ఓటర్లే స్వయంగా ఈఎఫ్‌లు డిజిటలైజేషన్ చేయించుకునేలా చర్యలు తీసుకోండి

- తహశీల్దార్ పి.జి.అరుణకు వినతిపత్రం అందించిన వైఎస్సార్‌సీపీ నాయకులు


తహశీల్దార్ పి.జి.అరుణకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త

భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో 'సర్' గడువు ఈనెల 24వ తేదీ వరకు పొడగించినందున ఇప్పటికీ మిగిలిపోయిన నోలుక్, హాజరుకాని ఓటర్లు స్వయంగా వచ్చి ఎన్యుమరేషన్ ఫారాలు అందించి డిజిటలైజేషన్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ కోరింది. మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ పి.జి.అరుణను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు ఇచ్చిన ఈఎఫ్ ప్రూఫులతో బీఎల్‌వోలు స్వయంగా ఈఎఫ్‌లను డిజిటలైజేషన్ చేయకుండా చూడాలని కోరారు. ఓటరు తనకు సంబంధించిన ప్రూఫులు, ఈఎఫ్‌లు ఇచ్చే సమయంలో వైఎస్సార్‌సీపీకు సంబంధించిన బీఎల్ఏలకు బీఎల్‌వోలు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో బీఎల్‌వోలు ఏవైనా పొరపాట్లు చేసి అక్రమ ఓట్లను నమోదు చేస్తే భారత ఎన్నికల సంఘంకు (సీఈసీ) పిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ సర్పంచ్ మోపిడి సిద్ధప్ప, నాయకులు ఎం.బసవరాజు, సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షా ఫలితాలపై

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సిబ్బంది

శెట్టూరు జూలై 15 ప్రభాతవార్త

వ్యవసాయ భూముల సారాన్ని పరిరక్షించడం, శాస్త్రీయ పద్ధతుల్లో మట్టి నమూనాలు సేకరించడం గురించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో "సాయిల్ స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్-2026" ఆధ్వర్యంలో బుధవారం శెట్టూరు ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఆర్సీ మరియు ఎస్‌టీఎల్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు మట్టి నమూనాలను సరైన పద్ధతిలో సేకరించడం, భూసార పరీక్షల ప్రాముఖ్యత, పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల దిగుబడి పెంపు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు లక్ష్మీనరసింహులు, రుమానా, మహరున్నీసా బేగం (ఎస్‌టీఎల్), మండల వ్యవసాయ అధికారి వాసుకి రాణి, ఎంఈఓ శ్రీధర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హనుమాయమ్మ, లక్ష్మణమూర్తి, ఎస్. శారదమ్మ, శివకుమార్, మోహన్ కృష్ణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది వెంకటేశ్తో పాటు 8వ, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటు


ముద్రగడ పద్మనాభంకు నివాళి అర్పిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్ జూలై 15 ప్రభాతవార్త

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటని బలిజ సంఘం నాయకులు, కాపునాడు నాయకులు, జనసేన నాయకులు అన్నారు. ముద్రగడ పద్మనాభం మృతి పట్ల బుధవారం హిందూపురం పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల కోడలి వద్ద ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన నాయకుడిగా, కాపు సమాజం హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా ముద్రగడ పద్మనాభం చరిత్రలో నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు హిందూపురం నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్సార్ మహేష్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల ఉమేష్, నాగరాజు, నిమ్మకాయల రాము, రజిని తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ లో విద్యార్థి ప్రతిభ


అవార్డు అందుకున్న చరణ్

హిందూపురం టౌన్ జూలై 15 ప్రభాతవార్త

అబాకస్ క్రీడలో హిందూపురం పట్టణానికి చెందిన రిటైర్డ్ సిరికల్చర్ ఆఫీసర్ దేవాంగం శంకరప్ప మనవడు చరణ్ ప్రతిభ కనబరిచారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రీజనల్ ప్రాడజీ ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ క్రీడా పోటీల్లో 3200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హిందూపురం పట్టణానికి చెందిన విద్యార్థి చరణ్ ప్రతిభ కనబరిచి ఇందుకు గాను విద్యార్థికి అవార్డును అందించి అభినందించారు. అబాకస్ క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి చలనను పలువురు అభినందించారు.

## ముద్రగడ మృతి పట్ల సంతాపం


ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్నాం వేణురెడ్డి

హిందూపురం జూలై 15 ప్రభాతవార్త

కాపు ఉద్యమ నేత వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బుధవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ముఖ్య నేతవేణు రెడ్డి ఆధ్వర్యంలో ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని అన్నారు. వైయస్ఆర్సీపీలో ముద్రగడ పద్మనాభం ఎంతో చురుకైన నేతగా పేరుందని ముక్కుసూటి మనిషిగా ఆయన కాపు సామాజిక వర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు దొంగలు అరెస్టు

- ఆటో సీజ్, రూ.20,600 నగదు, సీసీ కెమెరాలు, హుండీ స్వాధీనం
- విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ బి.మహానంది

ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోగల ఉద్భవలక్ష్మి ఆలయం, వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి నుండి ఆటోతోపాటు నగదు, హుండీ, సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈనెల 8వ తేదీన పెన్నహోబిళంలోని ఉద్భవలక్ష్మి ఆలయం, 12వ తేదీన కొనకొండ్లలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో చోరీలు జరిగాయన్నారు. ఈ క్రమంలోనే గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. రెండు ఆయాల్లో చోరీలకు పాల్పడిన గుంతకల్లు పట్టణానికి చెందిన తోటకూర గుజ్జల విశ్వతేజ, తలారి వంశీకృష్ణ, బోయ మహేష్‌లను బుధవారం వజ్రకరూరులోని ఎస్‌వీ గోడౌన్‌వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి నుండి పెన్నహోబిళం ఉద్భవలక్ష్మి ఆలయంలో చోరీ అయిన 20,600 రూపాయలు నగదుతోపాటు 4 సీసీ కెమెరాలు, కొనకొండ్ల ఆంజినేయస్వామి ఆలయంకు చెందిన హుండీ, చోరీలకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారని వివరించారు. ఈ సమావేశంలో ఉరవకొండ, వజ్రకరూరు ఎస్ఐలు పి.జనార్ధననాయుడు, నాగస్వామి సిబ్బంది పాల్గొన్నారు.


నిందితులను అరెస్టు చూపుతున్న సీఐ బి.మహానంది సిబ్బంది

## నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

శెట్టూరు జూలై 15 ప్రభాతవార్త

మండల ఎంపీడీవో సమావేశ భవనంలో నేడు (గురువారం) సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర ప్రజా సమస్యలపై సభ్యులు అధికారులతో చర్చించనున్నారు. ప్రస్తుత ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, ఈ సమావేశం ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు చివరి సాధారణ సర్వసభ్య సమావేశంగా నిలవనుంది. ఈ సందర్భంగా సభ్యులు తమ పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించడంతో పాటు, మండల ప్రజలకు ఉపయోగపడే పెండింగ్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని మండల వర్గాలు భావిస్తున్నాయి.

## గురుకుల బాలికల పాఠశాలలో ఫుడ్ కమిషన్ సభ్యుల ఆకస్మిక తనిఖీ

అమరాపురం జూలై 15 ప్రభాతవార్త

అమరాపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మి రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ షంషీద్ ఖాన్, తూనికల కొలతల అధికారి శివశంకర్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారుల బృందం, తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, వెంకటరమణ నాయక్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, ఒక్కో విద్యార్థికి నిర్దేశించిన పరిమాణంలో ఆహారాన్ని ఇస్తున్నారా అనే విషయాలను పరిశీలించారు. గత సంవత్సరం పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత శాతం ఎంత అనే వివరాలను ప్రిన్సిపాల్ అపర్ణను అడిగి తెలుసుకున్నారు.


భోజనం తనిఖీ చేస్తున్న దృశ్యం

## మత్తుమందు చల్లి బంగారు చోరీ

గుత్తి జూలై 15 ప్రభాతవార్త


చికిత్స పొందుతున్న నాగరత్న

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న నేసే వీధిలో నివాసముంటున్న శ్రీరాములు భార్య నాగరత్న అనే వృద్ధురాలు పై మత్తుమందు చల్లి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు ఆభరణాన్ని అపహరించారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. సదరు మహిళ తన ఇంటి ముందు నిద్రిస్తుండగా... గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై మత్తుమందు స్ప్రే చేసి ఒంటిపై ఉన్న దాదాపు 7 లక్షల రూపాయల విలువైన ఆభరణాన్ని చోరీ చేశారు.. బాధితురాలని చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు..ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్లు..పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు, 2026-27 విద్యాసంవత్సరానికి తమనియామకాల పునరుద్ధరణ కోసం ఈనెల 18వతేదీలోగా తమ తమ కళాశాలల ప్రిన్సిపాల్స్ కు దరఖాస్తు చేసుకోవాలని ఈ విషయాన్ని అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి. పద్మశ్రీ బుధవారం ప్రకటించారు. గత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 30, 2026 వరకు తమ విధులను పూర్తి చేసిన కాంట్రాక్ట్ లెక్చరర్లు మాత్రమే పునరుద్ధరణకు అర్హులని ఆమె తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన విద్యార్హత ధృవపత్రాలు, అనుభవ రుజువులు మరియు ఇతర సంబంధిత పత్రాల నకళ్లను జతచేయాలని సూచించారు. కళాశాల విద్యా శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు మరియు నిబంధనలకు అనుగుణంగా పునరుద్ధరణ ప్రక్రియ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అర్హులైన కాంట్రాక్ట్ లెక్చరర్లు నిర్దేశించిన గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

## మిషన్ పదవ తరగతిను తక్షణమే విరమించాలని

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**

ఎస్‌సీఈఆర్టీ విడుదల చేసిన "మిషన్ పదవ తరగతి-2027" కార్యక్రమంలో భాగంగా 13.07.2026 నుంచి ప్రతి రోజు సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించడం విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారుతుందని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జన శివయ్య, ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రతిరోజూ 3 నుంచి 5 కిలోమీటర్ల దూరం నడిచి లేదా సైకిళ్లపై పాఠశాలకు వస్తున్నారని, సాయంత్రం ఆలస్యంగా ఇంటికి చేరుకోవడం వల్ల ముఖ్యంగా బాలికలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఇంకా సిలబస్ పూర్తికాకముందే ఇటువంటి కార్యక్రమాలను అమలు చేయడం విద్యార్థులపై అనవసర మానసిక ఒత్తిడి పెంచుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల నుంచి ప్రత్యేక 100 రోజుల కార్యాచరణ అమలులో ఉన్నందున, ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం అమలు చేయకుండా పునఃపరిశీలించి తక్షణమే విరమించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

## కేశవరెడ్డి స్కూల్ సీజ్

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**



సీజ్ చేసిన కేశవరెడ్డి స్కూల్ ముందు జేఏసి నేతలు

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాల అమ్ముతున్నారని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు ధర్నా నిర్వహించగా, డిఈఓకి ఫోన్‌లో ఫిర్యాదు చేయగా మారుతినగర్ వద్ద ఉన్న కేశవరెడ్డి విద్యాసంస్థల ను అధికారులు పాఠ్యపుస్తకాలను పరిశీలించి కేశవరెడ్డి స్కూల్ పేరు మీద ఉండగా ఆ పుస్తకాలు రెండు గదులకు తరలించి సీజ్ చేసినట్లు విద్యార్థి జేఏసీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ రాష్ట్ర నేతలు సతీష్ చౌదరిలు మాట్లాడుతూ.. జీవో నెంబర్ 1 ప్రకారం ఏ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలుగాని, యూనిఫాం గానీ,షూ గాని, కోర్టు గాని అమ్మకూడదు, కానీ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార దేయంగా బయటకంటే స్కూల్లో 4,5 అధిక రెట్ల రెట్టింపుకు అమ్ముతున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం, కేశవరెడ్డి, ఎస్సార్, మాంటిసోరి, ది ట్రేలిస్, గ్లోబల్, సంసిద్ధి, ఏజిస్, విరిది, రఘు సైనిక్ స్కూల్, వంటి విద్యా సంస్థలు లికేజీ నుంచి 5వ తరగతి వరకు 6వేల నుంచి 9800 రూపాయలు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ 10300 నుంచి 18600 వరకు పాఠ్యపుస్తకాల పేర్లతో విద్యార్థులు తల్లిదండ్రులను నిలువుదోపిడికి పాల్పడుతున్నారు. గత 10 రోజుల నుంచి ధర్నా, నిరసన తెలియజేస్తున్న విద్యాశాఖ అధికారులు ఈరోజు కేశవరెడ్డి స్కూల్‌ను సీజ్ చేయడము శుభ పరిమాణమన్నారు. పాఠ్యపుస్తకాల పేరుతో వేలాది రూపాయల వసూలు చేసిన విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని పాఠశాల యజమాన్యాన్ని అడగ్గా తమపైన ఉన్న అధికారులతో మాట్లాడి వారం రోజులు లోపుగా తిరిగి నగదు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ధర్నాలో వివిధ సంఘాల నేతలు ప్రశాంత్, ఓబుల్ రెడ్డి, బీసీ విజయ్, రాజేష్, వాల్మీకి కాశీ,పోలార్డ్ నరేష్,గోవింద్, రేవంత్, యశ్వంత్, క్యాండియా, ప్రదీప్ తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు..

## ముద్రగడ మృతి కాపు జాతికి తీరనిలోటు

**అనంతపురం వైద్యం జూలై 15 ప్రభాతవార్త**



మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాయలసీమ బలిజ సంఘం నాయకులు

కాపు ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ మృతి కాపు జాతికి తీరని లోటు అని రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు అన్నారు ముద్రగడ మృతిని జీర్ణించుకోలేకున్నామని కాపు జాతికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపుల ఐక్యత కోసం ముద్రగడ చేసిన పోరాటాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం గౌరవ అధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు పాములరాయి వెంకటేష్ సంఘం ప్రధాన కార్యదర్శి పున్నం విజయభాస్కర్, కోశాధికారి కోనేటి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో రూ.40.18 లక్షల స్టీల్ చోరీ కేసు ఛేదన..

### రాజస్థాన్‌కు చెందిన నిందితుడు అరెస్ట్..



రూ.40.18 లక్షల స్టీల్ చోరీ కేసు ఛేదన.. నిందితుడిని అరెస్ట్ చేసిన గార్లదిన్నె పోలీసులు..

**గార్లదిన్నె, జూలై 15,ప్రభాత వార్త :**

అనంతపురం జిల్లా గార్లదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ స్టీల్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు అనంతపురం డీఎస్పీ శ్రీనివాసులు బుధవారం గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, ఉదయ్‌పూర్ జిల్లా, మాల్వి తాలూకా, విష్ణుపూర్ గ్రామానికి చెందిన సాగర్ వైరాగిను ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఆర్జాస్ స్టీల్ కంపెనీకి చెందిన సుమారు 30 టన్నుల స్టీల్ను లారీ ద్వారా తరలిస్తున్న సమయంలో రూ.22,18,701 విలువైన స్టీల్‌ను అపహరించినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.103/2026, సెక్షన్ 303(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పక్కా సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలోని రాజధాని ధాబా వద్ద పోలీసులు నిందితుడు సాగర్ వైరాగిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.22,18,701 విలువైన చోరీకి గురైన స్టీల్, అలాగే రూ.18 లక్షల విలువైన లారీని స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం రూ.40,18,701 విలువైన ఆస్తిని రికవరీ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.ఈ కేసును ఛేదించిన శింగనమల సీఐ రాగిరి రామయ్య, గార్లదిన్నె ఎస్ఐ ఎస్. మొహమ్మద్ భాషాతో పాటు కేసు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు.

## ఉమ్మడి అనంత జిల్లా మెట్ట ప్రాంతానికి నీరు ఇవ్వండి

### కరవు జిల్లా రైతాంగ సమస్యలను బోర్డు దృష్టికి తీసుకెళ్లిన ఐ డి సి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



ఐడీసీ సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం వైద్యం జూలై 15 ప్రభాతవార్త**

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ అధ్యక్షతన ఐదోవ బోర్డు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి, పరిపాలన, ఆర్థిక నిర్వహణ, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై బోర్డు సభ్యులు సమగ్రంగా చర్చించి, సమావేశ అజెండాలోని ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ భారతి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ డి సి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలను బోర్డ్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించే అవకాశాల గురించి విస్తృతంగా వివరించారు. కరవు జిల్లా ఆదుకోవాల్సిన ఆవశ్యకత గురించి ప్రస్తావిస్తూ.. ఐ డి సి బడ్జెట్ లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని బోర్డ్ దృష్టికి పత్తి చంద్రశేఖర్ తీసుకెళ్లారు.

## ప్రస్తుత కాలానికి అనుగుణంగా అద్దెలు పెంచి ఇవ్వాలి

### - కలెక్టర్‌ను కోరిన అద్దె కార్లు ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ నేతలు



కలెక్టర్ కార్యాలయంలో అర్జీని అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**

ప్రస్తుత కాలానికి అనుగుణంగా అద్దె కార్ల బాడుగ పెంచి ఇవ్వాలని ప్రభుత్వ అద్దె కార్ల ఓనర్లు, డ్రైవర్స్ అసోషియేషన్ నేతలు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాకు 2017లో జీఓ ఎంఎస్.నెంబర్ 87 ప్రకారం 01.06.2017 తేదిన రూ.35000/లు పెంచి ఇచ్చినారు. అప్పటి డీజిల్ రేటు రూ.64/లు, పెట్రోల్ రేటు రూ.69/లుగా ఉన్నది. ప్రస్తుతం ఇప్పటి ది:01.07.2026వ తేదీన డీజిల్ రేటు రూ.106/లు, పెట్రోల్ రేటు రూ.118/లుగా ఉన్నది. డ్రైవర్ల జీతాలు, మేయింటినెన్స్ చార్జీలు, కుటుంబ పోషణ నిమిత్తం ఖర్చులు బాగా పెరిగిపోయాయి. ప్రస్తుతం ఇస్తున్న బిల్లు ఏ రకంగాను మాకు సరిపోవడము లేదు. అయినా మేము ఆఫీసులో వాహనాలు తిప్పుతున్నాము. మాయందు దయుంచి బిల్లు రూ.45000/లు పెంచి ఇప్పించవలసినదిగా, మా సమస్య మీ ద్వారా గవర్నమెంట్ వారికి సిఫారస్సు చేయవలసినదిగా కోరుచున్నామన్నారు.

## మిషన్ మార్చ్ 2027ను రద్దు చేయాలి : ఎపి వైఎస్ఆర్‌టిఎ

**అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త**



డిఓకి వినతిపత్రం అందజేస్తున్న ఎపి వైఎసఆర్‌టిఎ నేతలు

ఈ నెల 13 నుండి 10వతరగతి విద్యార్థుల కోసం ఎస్ సి ఈ ఆర్ టి విజన్ మార్చ్-2027 కార్యక్రమం రూపొందించి అమలు చేయడం జరుగుతుంది. దీనిని వెంటనే విరమించు కోవాలని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. సాయంత్రం 4 గంటలనుండి 5 గంటలవరకు నిర్వహించడం ఇది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందికరంగా ఉంటుంది. కావున వెంటనే విరమించు కోవాలని అనంతపురం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, బి.శ్రీధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ అప్ప రవీంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సిద్ద ప్రసాద్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కృష్ణ నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.గోపాల్, జిల్లా నాయకులు ఎ.విశ్వనాథ్ రెడ్డి రమణారెడ్డి, బి.రమేష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనంతలో సోమానీ గ్రాండే షోరూమ్‌ను ప్రారంభించిన సోమానీ సిరామిక్స్

**అనంతపురం కల్చరల్, జూలై 15 ప్రభాతవార్త**



సోమానీ గ్రాండే షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సిరామిక్ టైల్స్, బాత్‌వేర్, బిల్డింగ్ సొల్యూషన్స్ తయారీలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ సోమానీ సిరామిక్స్ లిమిటెడ్ సోమానీ సిరామిక్స్ నగంలో అలనీ టైల్స్ పార్క్ ఆధ్వర్యంలో తన మొట్టమొదటి గ్రాండే షోరూమ్‌ను సంస్థ జాయింట్ ప్రెసిడెంట్ రాహుల్ శర్మ ప్రారంభించారు. దీని ద్వారా ఏపీలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కొత్త షోరూమ్, సోమానీ యొక్క సరికొత్త టైల్స్, బాత్ వేర్, శానిటరీ వేర్ కలెక్షన్‌లను ప్రదర్శిస్తుందని తెలిపారు. ఇది గృహ యజమానులు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, బిల్డర్ల యొక్క విభిన్న అవసరాలను తీరుస్తుంది. మొదటి గ్రాండే షోరూమ్, కంపెనీ రిటైల్ విస్తరణ వ్యూహంలో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతదేశం అంతటా నాణ్యత, ఆవిష్కరణ వినియోగదారు కేంద్రీకృత పరిష్కారాలను అందించడంలో దాని నిబద్ధతను బలపరుస్తుందని పునరుద్ఘాటించారు.

## డిప్యూటీ సిఇఓగా కృష్ణమూర్తి నియామకం

**అనంతపురం సిటీ, జూలై 15 ప్రభాతవార్త**



డిప్యూటీ సిఇఓగా కృష్ణమూర్తి నియామకం

అనంతపురం డిప్యూటీ సీఈఓగా కృష్ణమూర్తిని నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు జిల్లాలో ఎంపిడిఓగా పని చేస్తూ డిడిఓగా పదోన్నతి పొందారు. దీంతో అనంతపురం డిప్యూటీ సీఈఓగా పదోన్నతిపై నియమించారు. కర్నూలు జిల్లాలో పలు మండలాల ఎంపిడిఓగా పని చేశారు. సమర్థవంతంగా విధి నిర్వహణలో పని చేస్తారని గుర్తింపును పొందారు. గత కొంత కాలంగా ఇన్‌చార్జ్ డిప్యూటీ సీఈఓలు కొనసాగుతున్న నేపథ్యంలో రెగ్యులర్ డిప్యూటీ సీఈఓను పదోన్నతుల్లో భాగంగా కృష్ణమూర్తిని నియమించారు.

## నేడు ఎంపిడిఓల సమావేశం

### - జడ్పి సిఇఓ విజయలక్ష్మి

**అనంతపురం సిటీ, జూలై 15 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపిడిఓల సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు జడ్పి సిఈఓ విజయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపిఆర్‌సి సమావేశ మందిరంలో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆర్థిక అంశాలతోపాటు పంచాయితీరాజ్ విభాగంలో నూతన కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎంపిడిఓలు హాజరు కావాలని ఆయన సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారుడు షరీఫ్‌ను సన్మానించిన కే.ఎం.షకీల్ షఫీ

**అనంతపురం, జూలై 15 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు ఎం.ఎ.షరీఫ్ సాబ్‌ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకిల్ షఫీ, వారి తనయుడు కె.యం.జునైద్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మైనారిటీల సమస్యలు మరియు పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, మైనారిటీ కార్యనిర్వాహక అధికారి సైఫుద్దీన్, మైనారిటీ యువ నాయకులు షేక్ నూర్ బాబా పాల్గొన్నారు.

## టిడిపి మండల సమీక్ష సమావేశం

### - టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మండల నాయకులు గోరంట్ల మారుతినాయుడు

**శింగనమల, జూలై 15 ప్రభాతవార్త**

తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచన మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఆత్మారామ దేవాలయంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ బుధవారం నిర్వహించే టిడిపి సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెంకటేస్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బండి పరుశురామ్, చిన్న జలాలపురం కోయగూర పద్దన్న, పెరవలి మాజీ సర్పంచు రాజు, వెంకటరాముడు, గుర్రప్ప, ఎరిస్వామి, ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతాంగంపై దృష్టి సారించాలి

### - రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య

**శింగనమల, జూలై 15 ప్రభాతవార్త**



రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్యతో జిల్లా రైతు సంఘం నేతలు

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతాంగంపై దృష్టి సారించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు పడక పోవడంతో కరువు ఛాయలు నెలకొన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగంపై దృష్టి సారించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లానుంచి రాష్ట్ర రైతుసంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎ.కాటమయ్య, అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లారైతుసంఘం అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ, వెంకటరాముడుయాదవ్, నీళ్లపాల రామకృష్ణ, విటి.రామాంజినేయులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో తాడిపత్రి యువతికి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం.

**తాడిపత్రి అర్బన్ జూలై 15 ప్రభాతవార్త**



డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికైన దద్దం సుమలత

అనంతపురం జిల్లా తాడిపత్రి కి చెందిన దద్దం సుమలత ఏపీపీఎస్సీ విడుదల చేసిన డిగ్రీ లెక్చరర్ నియామక ఫలితాల్లో జువాలజీ విభాగంలో డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికై మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు...2025 విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన ఆమె ప్రస్తుతం అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం గోనబావి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.. ఉపాధ్యాయురాలి గా బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమై,కృషి,పట్టుదలతో ఏపీపీఎస్సీ డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించడం విశేషం,ఆమె సాధించిన విజయం పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది..డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికైన దద్దం సుమలతకు ఆమె భర్త సొరపు గిరి, పెదనాన్న దద్దం సుబ్బరాయుడు,తల్లి దద్దం సరోజ, అన్న దద్దం కృష్ణదేవరాయలు, మామ సొరపు తిరుపాలు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెలుగుప్ప మండల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026



**బెలుగుప్ప జూలై 15ప్రభాత వార్త**

బెలుగుప్ప మండల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026 జిల్లా కలెక్టర్ ఆనంద్,జిల్లా విద్యాశాఖ, ఆర్‌డిటి, DSA సౌజన్యంతో అండర్14 బాల,బాలికల కబడ్డీ,వాలీబాల్, ఖోఖో, బెలుగుప్ప మండల స్థాయి పోటీలు ఈరోజు 15వ తేదీ బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్ప నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీనారాయణ MPDO,బి.శివ SI, గోవిందరాజులు MEO1, హరికృష్ణ MEO2, వెంకట ప్రసాద్ HM,మల్లికార్జున టిడిపి నాయకులు, సునీల్ టిడిపి నాయకులు, రుద్రయ్య పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,



గోపాల్ రెడ్డి పిడి పాల్గొన్నారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుండి 13 బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా MPDO లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను మన బెలుగుప్ప మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని. ఈ క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల స్నేహం,క్రమశిక్షణ,లీడర్షిప్ క్వాలిటీస్ మెరుగవతాయని ఈసందర్భంగా తెలియజేశారు. శివ SI మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలుపలకు తీసి వారిని సాన పట్టి ప్రత్యేక శిక్షణ ద్వారా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా తయారు చేయవచ్చని ఈసందర్భంగా తెలియ జేశారు. టీడీపీ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సియం,నారాలోకేష్ విద్యాశాఖ మంత్రి క్రీడల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలకు ఎప్పుడైనా మావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఫైనల్స్ నందు విన్నర్స్ , రన్నర్స్ సాధించిన జట్లకు మెడల్స్ అందజేసారు . ఇక్కడ విజయం సాధించిన జట్లు త్వరలో జరగబోయే నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, గంగాధర్, పద్మజ, నిర్మల, రాధాకృష్ణ పాల్గొన్నారు.

విజయం సాధించిన జట్ల వివరాలు బాలికల విభాగంలో కబడ్డీ విన్నర్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. కాలువపల్లి రన్నర్స్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి వాలీబాల్ విన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం రన్నర్స్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటాద్రిపల్లి ఖో ఖో విన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కాలువపల్లి రన్నర్స్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్పాలుర విభాగంలో కబాడీ విన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి రన్నర్స్ :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండ్లపల్లి వాలీబాల్ విన్నర్స్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండ్లపల్లి రన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి ఖో ఖో విన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి రన్నర్స్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి.

## వైఎస్ఆర్‌సిపి నాయకుడు రంగస్వామిని పరామర్శించిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్

**శింగనమల, జూలై 15 ప్రభాతవార్త**



వైఎస్ఆర్‌సిపి నాయకుడు రంగస్వామిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు రంగస్వామి ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకుని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి రంగస్వామిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండండి, మీకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర నాయకులు తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి పబ్లిక్ వింగ్ మండల నాయకులు దాసరి వెంకటరమణ, వైస్ కన్వీనర్ బండి శ్రీనివాసులు, ఉల్లికల్లు వెంకటనారాయణ, నారాయణస్వామి, నూర్ మహ్మద్, బెస్త గోపాల్, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక సెంటు అని చెప్పి ఏకంగా 11 సెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం

### -తప్పుడు పత్రాలతో భూమి కబ్జా- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

**బుక్కరాయసముద్రం జూలై 15 ప్రభాతవార్త**



కబ్జాకు గురైయిన స్థలాన్ని చూపుతున్న బాధితులు

ఒక సెంటు భూమి కొనుగోలు చేసి ఏకంగా 11 సెంట్లను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వివరాల్లోకి వెల్లితే బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో చోటుచేసుకుంది. లక్షలు విలువ చేసే భూములను ఆర్టీసీ కండక్టర్ శివయ్య తన భార్య పేరుతో మా భూమిని కబ్జా చేశాడని బాధితుడు నారాయణమార్తి ఆవేదన వ్యక్తంచేశారు.1995లో సర్వేనంబర్ 248-2లో 6.14 ఎకరాలభూమిని కొనుగోలు చేశామన్నారు.4 ఎకరాలు విక్రయించగా మిగిలిన 2.14భూమిని 30 ఏళ్లగా మా ఆదీనంలోనే ఉంది.ఇదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ శివయ్య మాకు మానాన్న సమాదిపక్కన ఒక సెంటు స్థలం ఉందని,ఒక సెంటు స్థలం విక్రయిస్తే మాకు సమాదిదగ్గరకు దారి ఏర్పడుతుంని నమ్మబలికి ఏకంగా 11 సెంట్ల భూమిని మా కుటుంబ సభ్యలైన 7 మందితో విడివిడిగా పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నా రని బాధితురాలు నాగలక్ష్మి ఆవేదన వ్యక్తచేశారు. తమకు సంబందంలేనివ్యక్తులతో భూమినికొనుగోలుచేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి దర్జాగా మా భూమిలో 11సెంట్లస్థలంలో ప్రహరీగోడ వేశాడన్నారు. ఇదేమిటి అనిప్రశ్నిస్తే దౌర్జన్యంచేస్తున్నాడని వాపోయారు. బాధితులదిక్కుదోచక పోలీ సులను ఆశ్రయించిఫిర్యాదు చేసివా రిపై తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

**CHANGE OF NAME**

I **PULLALAREVU MANOHAR REDDY** S/o **P SURYANARAYANA REDDY.** (54 Yrs) D.No.: 1-84a, ACHANAPALLI (V), ANANTAPUR Rural & District, A.P, PIN-515004, I have changed my Name from **PULLALAREVU MANOHAR REDDY** (Old Name) TO **P MANOHARA REDDY** (New Name) Hence forth I am being called as **P MANOHARA REDDY** for all purpose.

04ATP13.qxd:04ATP13.qxd 16/07/26 10:35 PM Page 1



# వైసీపీ హాయాంలోనే రాయలసీమ సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం

**దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది వైసీపీ రౌండ్ టేబుల్ సమావేశాల తీరు..ఎమ్మెల్యే కాలవ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం జులై 15 ప్రభాతవార్త

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశాలపై ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీతీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందంటూ ఎద్దేవాచేశారు. రాయదుర్గంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కాల్వ శ్రీనివాసులు వైసీపీ వైఫల్యాలను ఎండగట్టారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమ పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. వైసీపీ హాయాంలో సాగునీరు, వ్యవసాయ రంగం పూర్తిగా చతికిలపడ్డాయని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో ప్రాజెక్టుల కోసం జగన్ ప్రభుత్వం కేవలం 2 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని.. అదే చంద్రబాబు నాయుడు తన గత హాయాంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఏకంగా 12,441 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారని గణాంకాలతో సహా వివరించారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఏడేళ్ల కాలంలో 25 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిన చరిత్ర ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, సీమ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. నెల్లూరులో జరిగిన వైసీపీ సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలను కాల్వ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సీమలో ప్రాజెక్టులను వేగంగా పరిగెత్తిస్తోందని, తాము అధికారంలో ఉండి ఏం చేశామని ప్రజలు అడిగితే ఏం సమాధానం చెప్పాలని విశ్వేశ్వర్ రెడ్డి కుండబద్దలు కొట్టారని.. వైసీపీ నేతల నోట కూడా నిజాలు వస్తున్నాయని కాల్వ పేర్కొన్నారు. సొంత జిల్లా ఉమ్మడి కడపలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 38 మంది ప్రాణాలు కోల్పోయినా నాటి సీఎం జగన్ స్పందించలేదని.. కానీ చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి బాధితులను పరామర్శించారని కాల్వ గుర్తుచేశారు. సీమను పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి ఉపాధ్యక్షుడు పూజారి శివకుమార్ పోరాళ్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ గడువు పొడిగింపును వినియోగించుకోవాలి..

- మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలి.. - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

అనంతపురం క్రైమ్ జులై 16 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం గడువును ఎన్నికల సంఘం ఈనెల 24 వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకునేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో నిర్వహించే సమావేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని విస్తృతంగా చర్చించాలని సూచించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి ఫారాలు పూర్తి చేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. ఈనెల 24వ తేదీ వరకు బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తున్నందున, ప్రతి ఇంటికి చేరుకుని ఇంకా ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లతో సంప్రదించి ప్రక్రియను పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కూడా పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# ఉమ్మడి అనంత జిల్లా మెట్ట ప్రాంతానికి సాగునీరు ఇవ్వండి ఐడిసిడైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లా మెట్ట ప్రాంతానికి నీరు ఇవ్వాలని ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ బోర్డు దృష్టికి తీసుకువచ్చారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ అధ్యక్షతన ఐదోవ బోర్డు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి, పరిపాలన, ఆర్థిక నిర్వహణ, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై బోర్డు సభ్యులు సమగ్రంగా చర్చించి, సమావేశ అజెండాలోని ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ భారతి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ డి సి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలను బోర్డ్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించే అవకాశాల గురించి విస్తృతంగా వివరించారు. కరవు జిల్లా ఆదుకోవాల్సిన ఆవశ్యకత గురించి ప్రస్తావిస్తూ.. ఐ డి సి బడ్జెట్ లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని బోర్డ్ దృష్టికి పత్తి చంద్రశేఖర్ తీసుకెళ్లారు.

# మెరిట్ ఆధారంగానే ఎఇఇ పోస్టుల నియామకం

**- ఈనెల 20వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి - ఆగష్టు 22 నుంచి 29వరకు రాతపరీక్షలు**

**- నియామకాల్లో అవకతవకలకు చోటు లేదు - ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**



ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ జూలై 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎపిట్రాన్స్కో, ఎపిజెన్కో, ఎపిఎస్పిడిసిఎల్, ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ సంస్థల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా రాతపరీక్షలో మెరిట్ ద్వారానే నియామకాలను చేపట్టడం జరుగుతుందని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిట్రాన్స్కో లో ఎల్కట్రికల్ ఇంజనీర్లు 16, టెలికామ్ 10, సివిల్ ఇంజనీర్లు 23 మొత్తం కలిపి 200, ఎపిజెన్కోలో ఎల్కట్రికల్ ఇంజనీర్లు 52, మెకానికల్ 21, ఎల్కట్రానిక్స్ 7, సివిల్ ఇంజనీర్లు 20 మొత్తం కలిపి 100, ఎపిఎస్పిడిసిఎల్లో ఎల్కట్రికల్ ఇంజనీర్లు 125, టెలికామ్ 4, సివిల్ ఇంజనీర్లు 6 మొత్తం కలిపి 135, ఎపిఇపిడిసిఎల్లో ఎల్కట్రికల్ ఇంజనీర్లు 128, టెలికామ్ 3, సివిల్ ఇంజనీర్లు 4 మొత్తం కలిపి 135, ఎపిసిపిడిసిఎల్లో ఎల్కట్రికల్ ఇంజనీర్లు 56, టెలికామ్ 1, సివిల్ ఇంజనీర్లు 3 మొత్తం కలిపి 60 పోస్టుల నియామకానికి ఆయా సంస్థలు ప్రకటనను జారీ చేయడం జరిగిందన్నారు. నియామక ప్రకటనలో పేర్కొన్న షెడ్యూల్ మేరకే ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 20వతేదీలోగా అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్ పేర్కొన్న విధంగానే ఈ యేదాది ఆగష్టు 22వతేదీ నుంచి 29వతేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ షెడ్యూల్ తేదీల్లో ఎటువంటి మార్పు వుండబోదని స్పష్టం చేశారు.

# ఉరవకొండ చెరువుకు మహర్దశ..!

- 50 లక్షల రూపాయల పీఎంకేఎస్‌వై నిధులతో సుందరీకరణ పనులు
- ఏర్పాటు కానున్న వాకింగ్ ట్రాక్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ తదితరాలు
- మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో చురుగ్గా కొనసాగుతున్న పనులు
- పనులు పూర్తి అయితే చెరువు పరిసరాల్లో అహ్లాదకరమైన వాతావరణం



ఉరవకొండ పట్టణంలోని 20 ఎకరాల విస్తీర్ణంలోగల చెరువు



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త



చెరువు కట్టను అభివృద్ధిచేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పదుల సంవత్సరాలుగా ఎలాంటి ఆలనా పాలనకు నోచుకోక అపరిశుభ్రతకు నిలయంగా మారిన ఉరవకొండ చెరువుకు మహర్దశ కలుగుతోంది. సుంకలమ్మ ఆలయం ఎదురుగా, బీబీ జైనబ్బీ దర్గాకు పక్కన ఉన్న చెరువును పూర్తిస్థాయిలో



చెరువులో పూడికను తొలగించిన దృశ్యం

అభివృద్ధి చేసి అక్కడ అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆశయానికి అనుగుణంగా గడిచిన 3 నెలల కాలంగా డబ్ల్యూడీసీ ప్రధానమంత్రి కృషి సంచయ్ యోజన (పీఎంకేఎస్‌వై) 2.0లో భాగంగా 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. పనులు మరో నాలుగైదు నెలలపాటు కొనసాగే పరిస్థితులు కనబడతుండగా అవి పూర్తి అయితే ఆ ప్రాంతం రూపురేఖలు మారనున్నాయి. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణంలోని 6, 9వ వార్డుల పరిధిలో 20 ఎకరాల విస్తీర్ణంలోగల చెరువులో అభివృద్ధి పనులు కొనసాగుతుండటంపట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు చెరువులో కనీసం పూడిక తీసి నీటి నిలువ సామర్థ్యం పెంచిన దాఖలాలు కూడా లేకపోగా ప్రస్తుతం 50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ పనులు కొనసాగుతుండటంతో చెరువు చుట్టూ ఉన్న కాలనీలు సైతం కొత్త శోభను సంతరించుకోనున్నాయి. రాష్ట్ర ఆర్థికశాఖ మం త్రి పయ్యావుల కేశవ్ చెరువు అభివృద్ధి చేయాలని సంకల్పించి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. చెరువు చుట్టూ గట్టును వెడల్పు, బలోపేతం చేయడం, వాకింగ్ ట్రాక్, ఎగువ భాగంలో ఉన్న గట్టుకు రక్షణ గోడ, అలుగు భాగం పునరుద్దరణ, కాంక్రీట్ పీఠంతో కూడిన జెండా కట్ట, చుట్టూ సోలార్ దీపాలు, కూర్చోవడానికి ఆర్‌సీసీ బెంచీలు, పిల్లల పార్కు, ఆటవస్తువులు, పరికరాలు, ఓపెన్ జిమ్, ప్రవేశ ద్వారం ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం గట్టు వెడల్పుచేసి బలోపేతం చేసే పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. మిగిలిన పనులు పూర్తి అయితే చెరువు ప్రాంతంలో అహ్లాదకరమైన వాతావరణాన్ని ఆశ్వాదించడానికి భారీ తరలివచ్చే పిల్లలు, పెద్దలతో కిటకిటలాడుతూ కనిపించనుంది.

# రాజధాని అమరావతిలో అభివృద్ధి పేరుతో దోపిడీ

**- ప్రతి పనిలోనూ అవినీతి, అక్రమాలు**
**- రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా తక్షణమే ప్రకటించాలి**
**- వర్షాభావంతో ఇబ్బందుల్లో ఖరీఫ్ రైతులు**
**- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ఆదుకోవాలి**
**- సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గం సభ్యులు జగదీష్**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, తదితరులు

అనంతపురం, జులై 15, ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర రాజధాని అమరావతిలో అభివృద్ధి పేరుతో చేస్తున్న ప్రతి పనిలోనూ భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు జగదీష్ ఆరోపించారు. బుధవారం అనంతపురంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని అన్నారు. తాము అమరావతి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని అన్నారు. కానీ పనుల పేరుతో ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు వేల కోట్ల రూపాయల ప్రజాసొమ్మును కట్టబెడుతున్నారని, ఇది సరికాదని హితవు పలికారు. ఒక చదరపు అడుగు నిర్మాణానికి అయ్యే ఖర్చు సగటున 5 వేల రూపాయలు ఉంటుందని, కానీ టిడిపి ప్రభుత్వం ఏకంగా 16 వేల నుంచి 20 వేల రూపాయల వరకు ఇస్తుండడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. తెలంగాణాలో సచివాలయం ఏర్పాటుకు, ఢిల్లీలో నూతన పార్లమెంటు భవన నిర్మాణానికి కేవలం చదరపు అడుగుకు కేవలం రూ.6 వేలు చెల్లించారని గుర్తు చేశారు. కానీ అమరావతిలో ఏకంగా రూ.20 వేల వరకు అడుగునకు చెల్లించడం వెనుక అవినీతి,అక్రమాలు దాగున్నాయనిఅన్నారు. గతంలోవైసిపి ప్రభుత్వం రుషికొండలో ప్యాలెస్ నిర్మాణాన్ని వ్యతిరేకించామని గుర్తు చేశారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అమరావతిలో కూడా అలాంటి తప్పిదమే చేస్తోందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి కేవలం కొన్ని జిల్లాలకే పరిమితం కాదని, రాష్ట్రంలోనే అన్నిజిల్లాలకు ఉద్యోగఉపాధి అవకాశాల్లో భాగస్వామ్యం కల్పించాలని, అందువల్ల రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజనలు కూడా ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవక భూములు బీటులు వాలాయన్నారు. తక్షణమే రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేయాలని, వారి రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాదిలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని శాస్త్రవేత్తలు కూడా ముందుగానే హెచ్చరించారని తెలిపారు. కానీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని అమరావతిలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రాజేష్‌గౌడ్, సిపిఐ నాయకులు లింగమయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు గైడ్లు విక్రయిస్తున్న టీచర్లు...!

**- గైడ్లలో చూసుకొని రాసుకోమని చెప్పి ఖాళీగా కూర్చుంటున్న టీచర్లు - గత కొన్నేళ్లుగా సాగుతున్న వ్యవహారం - ఇన్ ఛార్జ్ డీఈఓ దృష్టికి వెళ్లడంతో విచారణ విచారణలో వాస్తవాలు వెలుగులోకి**



పాఠశాలలో విచారణ చేస్తున్న ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్, జూలై 15 ప్రభాతవార్త

ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు గైడ్లు, ప్రైవేటు పుస్తకాలను విక్రయాలు చేసి చదివించకూడదని ప్రభుత్వ నిబంధన ఉంది. కానీ ఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాజాగా విద్యార్థులకు టీచర్లే గైడ్లు విక్రయించారు. ఈవ్యవహారం గతకొన్నిసంవత్సరాలుగా కొనసాగుతుంది. అయితే ఈ వ్యవహారం రెండు రోజుల క్రితం ఇన్ ఛార్జ్ డీఈఓదృష్టికివచ్చింది. ఆయన విచారణచేయడంతో వాస్తవాలు వెలుగులోకివచ్చాయి. అనంతపురంజిల్లా బుక్కరాయసముద్రం మండలంలో కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతినుండి పదవతరగతి వరకు దాదాపు 100 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు ప్రభుత్వము ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేసింది. పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాలను చూసి విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులు తాజాగా జిల్లా కేంద్రంలో గణితం మినహా మిగిలిన నాలుగు సబ్జెక్టుల గైడ్లను కొనుగోలు చేసి విద్యార్థులకు విక్రయించారు. ఒక సబ్జెక్టు గైడ్ రూ.100లు చొప్పున నాలుగు సబ్జెక్టుల గైడ్లకు రూ.400 ప్రకారం వంద మంది విద్యార్థులతో రూ.40 వేలు వసూలు చేశారు. మిగిలిన మూడు సబ్జెక్టుల టీచర్లు తెలుగుసబ్జెక్టు టీచర్‌తోనే ఈవ్యవహారం అంతా నడిపించారు. అలావిద్యార్థులకు గైడ్లను విక్రయించి అందులో చూసి రాసుకోవాలని చెప్పి టీచర్లు ఒకచోట ఖాళీగా కూర్చొని ముచ్చట్లు పెట్టుకుంటున్నారు. ఈ వ్యవహారం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. ఈవిషయం గతంలో పనిచేసిన హెచ్‌ఎంలకు తెలిసినకూడా పట్టించుకోవడం లేదని తెలిసింది. హెచ్‌ఎం టీచర్లు ఇలా నిర్లక్ష్యం చేయడం వలన ప్రతి ఏడాది పదో తరగతి విద్యార్థులలో కేవలం సగం మంది మాత్రమే పాస్ అవుతున్నారు. అయితే ఈ వ్యవహారంతాజాగాకూడా కొనసాగింది. అయితేఈ విషయం పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా మంగళవారం ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు దృష్టికి వెళ్ళింది. ఇన్ ఛార్జ్ డీఈఓవెంటనే స్పందించి అదేరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు పాఠశాలకు ఆకస్మికంగా వెళ్లి విచారణ చేపట్టారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల బ్యాగులలో పుస్తకాలను పరిశీలించారు. చాలామంది విద్యార్థులతో గైడ్లు ఉన్నట్లు బయటపడ్డాయి. మరికొందరు విద్యార్థులతో పాత గైడ్లు కూడా ఉన్నట్లు బయటపడ్డాయి. ఈ గైడ్లను మీకు ఎవరు ఇచ్చారని విద్యార్థులను అడగగా.... టీచర్లు డబ్బులు తీసుకొనివచ్చారని విద్యార్థులు ఇన్చార్జి డీఈఓ కి తెలిపారు. ఈ వ్యవహారం నుండి టీచర్లు బయటపడడానికి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ అవి బెడిసి కొట్టాయి. ఆ తర్వాత టీచర్లతో సమావేశం నిర్వహించారు. గైడ్ల విక్రయాల విషయం మీకు తెలియదా? అని ఇన్ ఛార్జ్ హెచ్ఎంను ఇన్‌ఛార్జ్ డీఈఓ ప్రశ్నించగా... తానుమూడు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నానని, అప్పటినుండి ఈ వ్యవహారం కొనసాగుతుందని, ఇలా చేయకూడదని నేను చెప్పినప్పటికీ టీచర్లు పట్టించుకోలేదని ఆయన సమాధానం ఇస్తూ అదే విషయాన్ని రాసి ఇవ్వడం జరిగింది. మిగిలిన టీచర్లతో కూడా రాయించుకోవడం జరిగింది. గణితం మినహా మిగిలిన టీచర్లు తమకేమీ తెలియదని, అంతా తెలుగు టీచర్ చేశారని చెప్పి, అనే విషయాన్ని రాసిచ్చారు. తెలుగు టీచర్ మాత్రం మిగిలిన సబ్జెక్టు టీచర్లు అంతా కలిసే గైడ్లు కొనుగోలు చేసి విద్యార్థులకు విక్రయించామని చెప్పి అదే విషయాన్ని రాసి ఇవ్వడం జరిగింది. విద్యార్థులతో తీసుకున్న డబ్బులు మొత్తం వెనక్కి చెల్లిస్తానని, తనది మొదటి తప్పుగా భావించి క్షమించాలని కోరారు. గైడ్లతో కాకుండా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను చూసి విద్యార్థులకు పాఠాలు బోధించాలని, ఇంకోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవని ఇన్ ఛార్జ్ డీఈఓ హెచ్చరించారు. విచారణ నివేదికను డీఈఓ కార్యాలయం కి పంపిస్తామని ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు వార్త కు తెలిపారు.

# చిన్నారులకు నాణ్యమైన ఆహారం, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఆహార కమిషన్ సభ్యులు హెచ్చరిక..**

మడకశిర టౌన్ జూలై 15 ప్రభాతవార్త.

రాష్ట్రంలో చిన్నారులకు, విద్యార్థులకు, విద్యార్థినీలకు, ప్రభుత్వం అందించే నాణ్యమైన ఆహారం, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ గౌరవ సభ్యులు ఇ. లక్ష్మిరెడ్డి తెలిపారు. నియోజక వర్గంలోని మడకశిర, రొల్ల, అమరాపురం, గుడిబం డ,మండలాల్లోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్, విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. బుధవారం మడకశిర పట్టణంలోని 5 వ వార్డు 2 వ అంగన్వాడీ కేంద్రం, రొల్ల మండలం కల్లుర్రొప్పం అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణులకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం నిల్వల ను ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని, హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యక ర్తలను ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీపడకూడదని స్పష్టం చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారి కి సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల పంపిణీలో గానీ, మధ్యాహ్న భోజన పథకం అమలులో గానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులపై, సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో లో డిఎస్ఓ, వంశీ కృష్ణ రెడ్డి, సివిల్ సప్లైస్ డిఎం, రాజు నాయక్, ఐసిడిఎస్ పిడి, ప్రమీల, ఎం డి ఎం, ఎడి, వినయ్, తహశీల్దార్లు, జెసిటిఓ అనిత, ఎఫ్ఎసి, సిడిపిఓ రాధా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు శ్రీదేవి, లీలావతి, ఎంఈఓ భాస్కర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, రెవెన్యూ, ఆహార సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పూత పూస్తాం..తాళ్లు కడతాం..!

- కూలేందుకు సిద్ధం..అధికారుల చోద్యం..!
- ప్రమాదాల ముప్పు..కనిపించని కనువిప్పు





అమ్మవారిశాల ఎదురుగా తాళ్లే ఆధారంగా ఉన్న విద్యుత్తు స్తంభం,రామస్వామి గుడి వీధిలో గాలిలో దీపంలా మారిన విద్యుత్తు స్తంభం







రామస్వామి గుడి వీధిలో పూర్తిగా శిథిలమైన విద్యుత్తు స్తంభం, ఇళ్ల మధ్యన గజిబిజి విద్యుత్తు తీగలతో అడుగు భాగం శిథిలమైన స్తంభం, శిథిలమైన సిమెంటు స్తంభానికి సిమెంటు పూత వేసిన విద్యుత్తు అధికారులు

యాడికి(తాడిపత్రి), జులై 15, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉన్నతాధికారులు ప్రారంభించిన కరెంటోళ్ల జనం బాట మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. పెద్ద పెద్ద సమస్యలు దేవుడెరుగు. వీధుల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదు. 'కరెంటోళ్ల జనం బాట', 'డయల్ యువర్ సీఎండ్డీ', 'ప్రత్యేక విద్యుత్తు అదాలత్', కన్జూమర్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టమ్(సీజీఆర్ఎస్)..ఇలా చెప్పుకుంటూ పోతే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్తు శాఖ చాలా కార్యక్రమాలే చేపడుతోంది. కానీ ఇవన్నీ ఆర్భాటానికే తప్ప వినియోగదారుల అవస్థలు తీర్చడం లేదనేది క్షేత్రస్థాయిలో ఎవరిని అడిగినా చెబుతారు. తమ ఇళ్ల మధ్యన, పొలాల్లో విద్యుత్తు స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి, చోద్యం వీడండంటూ విద్యుత్తు సిబ్బంది, అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నా కూడా విద్యుత్తు అధికారుల్లో కనువిప్పు కలగడం లేదు. యాడికిలోని అమ్మవారి శాల ఎదురుగా విద్యుత్తు స్తంభం పూర్తిగా ఒరిగిపోయి ఉంటే చెన్నకేశవస్వామి రథానికి అడ్డు వస్తుందని తాళ్లతో ఒక ఇంటికి కట్టిపడేశారు. అంతే మూడు నెలలు దాటినా ఆ తాళ్ల మీదనే ఆ స్తంభం ఆధారపడి సేవలందిస్తోంది. ఇక అంకాలమ్మ వీధిలోని ఓ విద్యుత్తు స్తంభం తన నుంచి వినియోగదారులు పొందిన సర్వీసు తీగలే ఆధారంగా నిలబడింది. ఈ స్తంభం అడుగు భాగం సిమెంటు కాంక్రీటు పూర్తిగా పోయి కడ్డీలు కనిపిస్తుంటే ఆ కడ్డీలు కనిపించకుండా విద్యుత్తు అధికారులు సిమెంటు పూత పూయడం విడ్డూరం. రామస్వామి గుడి వీధిలో ఓ ఇనుప స్తంభం కింది భాగం పూర్తిగా శిథిలమై వేలాడుతోంది. పెద్దగా గాలి వీచినప్పుడల్లా చెట్టు ఊగినట్టు ఊగుతోందని, ఎప్పుడు ఎవరి మీద పడుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నామని ఆ వీధి మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు అధికారులు స్థానికంగా లేకపోవడం, సమయపాలన లేకపోవడం, అరకొర సిబ్బంది అందుబాటులో లేకపోవడం, తరచూ స్తంభాలు, విద్యుత్తు సామగ్రి కొరతను సాకుగా చూపడంతో వినియోగదారుల సమస్యలు తీరడం లేదు. విద్యుత్తు శాఖ తీరు మారదు, సేవలందవనే నిరాశ ప్రజలను చుట్టుముడుతోంది. నిరంతరం అంతరాయమే ప్రజలను వేదిస్తోంది. ఉన్నతాధికారులైనా మెరుగైన సేవలందించేందుకు చొరవ చూపాలని మండల వ్యాప్త వినియోగదారులు కోరుతున్నారు.